“నిశ్చయంగా, స్వర్గంలో ఒక బజారు ఉంది. వారు (విశ్వాసులు) ప్రతి శుక్రవారం ఆ బజారుకు వస్తారు

అనస్ ఇబ్నె మాలిక్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పలికినారు: “నిశ్చయంగా, స్వర్గంలో ఒక బజారు ఉంది. వారు (విశ్వాసులు)
ప్రతి శుక్రవారం ఆ బజారుకు వస్తారు. అపుడు ఉత్తరం వైపు నుండి గాలి వీస్తూ మందమారుతాన్ని, వారి ముఖాల మీద, బట్టల మీద చల్లుతూ, వారి మనోహరతను, సౌందర్యాన్ని పెంచుతుంది. ఆ తరువాత వారు తమ కుటుంబాల వద్దకు పెరిగిన ఆకర్షణతో, శోభతో మరింత సౌందర్యవంతులుగా తిరిగి వస్తారు. వారి కుటుంబ సభ్యులు ఆరితో ఇలా అంటారు: అల్లాహ్ సాక్షి, మా తర్వాత మీరు ఆకర్షణను మరియు సౌందర్యాన్ని పెంచుకున్నారు. అల్లాహ్
సాక్షి, మా తరువాత మీరు సౌందర్యములోను, శోభ మరియు ఆకర్షణలోనూ నిశ్చయంగా అభివృద్ధి చెందారు."
[ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేస్తున్నారు: స్వర్గంలో వారికి (విశ్వాసులకు) ఒక బజారు ఉంది, అక్కడ వారు కలుసుకుంటారు, అక్కడ కొనుగోలు లేదా అమ్మకం ఉండదు, మరియు వారు తాము కోరుకున్నదానిని తీసుకుంటారు. వారందరూ ప్రతి ఏడు రోజులకోసారి అక్కడకు వస్తారు. ఉత్తరం వైపునుండి గాలి వీస్తూ వారి ముఖాలను, దుస్తులను కదిలిస్తుంది. వారి సౌందర్యం, అందం పెరుగుతాయి. వారు తమ అందం మరియు సౌందర్యం పెరిగిన స్థితిలో తమ కుటుంబాలకు తిరిగి వస్తారు, వారి కుటుంబాలు వారితో ఇలా అంటాయి: అల్లాహ్ సాక్షి, మేము వెళ్ళిన తర్వాత మీ అందం మరియు సౌందర్యం మరింత పెరిగింది. వారు (మరలా) ఇలా అంటారు: అల్లాహ్ సాక్షి, మేము వెళ్ళిన తర్వాత మీ అందం మరియు సౌందర్యం మరింత పెరిగింది.

http://sunnah.global/hadeeth/te/show/8353